పాలుపారిన భాగ్యసీమ

"శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమలు
వాగ్రిలినది ఈ భరతఖండము
భక్తి పాడర తమ్ముడా!"

ఇది ఒకనాటి మనగాథ. ఆనాడు మనదేశం సిరిసంపదలకు. పాడి-పంటలకు పుట్టినిల్లుగా వుండేది. కళలన్నీ ఆదరణతో పోషింపబడేవి. సహజీవనం, సహకారజీవనంఅనాడేమనంప్రపంచానికి నేర్పాం. వల్లె సీమలు కళకళలాడుతుండేవి. ప్రతిరైతుకూ ఇంట్లో పాడి, పొలంలో పంట; శ్రమకుతగ్గ ఫలం గ్రామాలన్నీ. స్వయం పోషకంగా వుండేవి. ఆనాటి జీవితం నిత్యకళ్యాణం-పచ్చతోరణం. కాని విధి క్రమంగా చిన్న చూపు చూసింది. కాలగర్భం కాటు వేసింది. పూలమ్మిన చోటనే కట్టెలమ్మవలసి వచ్చింది. జీవితంలో కష్టసుఖాలలాగే, రోజులో చీకటి-వెలుతురులాగే ఒకజాతి గమనంలో కూడ గడ్డురోజులు-మంచిరోజులు వుంటాయి. మన దేశం విషయంలో కూడా అవకాశాలు ఇలాగే జరిగింది. తరతరాల మనజీవన వ్యవస్థ, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు క్రమంగా క్షీణించిపోసాగాయి. గ్రామాలలోని రైతుఆర్థిక స్థితి క్రమంగా సన్నగిల్లింది, వారిలో వుత్సాహం దిగజారిపోయింది. ఎందువల్ల ఈ దుర్గతి? ఈ పతనానికి ఎవరు కారకులు? కారణంలేక పోలేదు. పరిపాలనలో మనదేశంలో తలెత్తిన లోపాలు, జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టయినవి,మన సంపద, నాగరికతలతో కన్నుగుట్టిన విదేశీయులకు ఇంతకు మించిన అవకాశమేముంది? చిలిపోతే భూలిపోతామన్న సూక్తి నిజమయింది.

పరదేశీయులు మనగడ్డపై కాలు పెట్టడంతో దేశానికి దుర్దశ ప్రారంభమైంది. క్రమంగా చీకటులు కమ్ముకొన్నాయి. ఎటుచూసినా విషాదఛాయలే. పనతిక్కల్లి పోషణలో నిర్లక్ష్యవలె విదేశీ పరిపాలనలో మనపాట్లు ప్రారంభమయ్యాయి. కాలచక్రపు ఆటుపోటు అతి జాతి ఆర్థిక వ్యవస్థకు కదిలింది. ఇంకేమనుంది. ప్రజల జీవితం రోజు రోజుకూ గడ్డు సమస్యగా తయారయ్యింది. గ్రామాలలో నివశిస్తున్న భారతదేశం తన పూర్వ సౌందర్యాన్ని, జీవన ప్రమాణాన్ని పోగొట్టుకొంది. ప్రజలలో వుత్సాహంలేదు; రైతు ముందడుగు వేయలేదు. ఎలాసాధ్యం? శ్రమకుతగ్గ ఫలితం లేకయ్యే! పాడి పంటలు రైతుకు రెండు కండ్లవంటివి. వాటిలో దుమ్ముపడ్డది. తన రెండుకళ్లుగా చూసుకొంటున్న పాడి-పంటలపై దుమ్ము కొట్టబడింది. అతని బ్రతుకంతా చీకటైపోయింది ఒక ప్రక్క. విపరీతమైన పన్నులు. మరో ప్రక్క. అతనిపొలానికి తగినంత నీరులేదు. వచ్చినా సకాలంలో అందదు. తన పశువుకు తగిన ఆహారం. ఆదరణలేదు. వీటన్నిటికితోడు అధికారుల దౌర్జన్యం! ఎన్నిటికని తటుకోగలడు! ఎంత కాలం భరించగలడు? క్రమంగా అతనిలోని వుత్సాహం నశించిపోయింది, నైరాశ్యం వ్యాపించింది మేలైన జీవితాన్ని సాధించాలన్న ఆ కాంక్ష ఇక అతనిలోలేదు. దాని ఫలితంగా గ్రామాలు శిథిలమైపోయాయి. ఆర్థికంగా, సాంఘికంగా, జనహీనత ఏర్పడింది. సెనుకటినైతన్యం, జీవకళ నశించాయి. ఉన్నదానితోనే జీవించాలన్న స్థాయికి ప్రజలు దిగజారిపోయారు.

ఈ దారిద్ర్యానికి అంతులేదా? ప్రజలకి దైన్యస్థితి నుండి మోక్షంలేదా? కలకాలం మనపూర్వ వైభవాన్ని స్మరించుకొని బ్రతకవలసిందేనా? ఈ ప్రశ్నలు కొందరికైనా కలవరపరచక మానవు. ఒక జాతిని నిద్రనుండి మేల్కొలిపేటందుకుగాని, ఆ జాతిని దాసనిశృంఖలనుండి విముక్తి చేసేటందుకు గాని ప్రతి యుగంలోను, ప్రతి దేశంలోను కారణజన్ములు ఉద్భవిస్తారని మన పురాణేతిహాసాలు, చరిత్ర చెబుతున్నాయి. భారతదేశం విషయంలోనూ అలాగే జరిగింది. శతాబ్దాల దాస్యంనుంచి మనలను రక్షించేటందుకు గ్రామ రాజ్యం ద్వారా మనపూర్వపు వైభవాన్ని చేకూర్చేటందుకు, వున్న సంపదను ప్రజలంతా సమంగా అనుభవించేటందుకు ఒక మహావ్యక్తి నడుంకట్టాడు. శాంతి, అహింసలే ఆయనకు ఆయుధాలు. నిరాడంబర జీవితమే ఆయన సాగరికత సలలైతోట్ల భారతీయ హృదయాలే ఆయనకు అండ. ఈ అపూర్వ ప్రయత్నంలో, శాంతి సమరంలో అయనకూ, భారత జాతికి విజయం లభించింది. ప్రపంచ చరిత్రలో నిజంగా నూతనాధ్యాయసృష్టించాడు ఆ సృష్టికర్త జాతిపిత గాంధీజీ

1947 ఆగస్టు 15 మన జాతికి సర్వదినం. దేశభక్తుల త్యాగనిరతి ద్వారా స్వాతంత్ర్యఫలం మనచేతి కందిన రోజది. ఆనాడు దేశంలోని ఆబాల గోపాలం ఆనందోత్సాహాలతో పరవళ్ళు త్రొక్కాం ఎందుకు? ఆ నాటినుండి మనజాగోగులు దిద్దుకోవడం మనచేతుల్లోనే వచ్చింది గాబట్టి, మన స్థితిని పరిశీలించుకొని దేశంలోని సంపదను ప్రజల అవసరాలకనుగుణంగా వినియోగించుకోవచ్చుగనుక అందువల్ల యెల్లాచెడుదైన మన ఆర్థికవ్యవస్థ మళ్ళీ పుంజుకొంటుంది. శ్రమకుతగ్గ. ఫలితం.అభిరుచికితగినజీవనం పాదిలభిస్తుంది. ప్రతి పౌరుడూ ఈ మాతం ఆశించడం న్యాయమే కదా!

స్వాతంత్ర్యం పచ్చాక

వందల సంవత్సరాల తరువాత మళ్ళీ ఢిల్లీకోటపై జాతీయ పతాకాన్ని చూశాం. ఈ తరంవారు నిజంగా అదృష్టవంతులు. గాలి నీరువలె స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛగాను, న్యాయంగాను అనుభవించడంకంటె అదృష్టమేముంది? మన మెన్నుకున్న ప్రతినిధులు కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రభుత్వాల నేర్పరచారు.రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు ఆర్థిక, సాంఘిక సమానతను సాధించేటందుకు నడుంకట్టారు. ఐతే ఇది అంతతేలికైన పనా? ఈ లక్ష్యాన్ని చేరేముందు మనదేశపు స్వభావం, పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసికోవాలి.

పాడి-పంటల దేశం

భారతదేశ మనగానే మనకు ముందుగా స్ఫురించేది ఈ దేశంలో వ్యవసాయం ప్రధానవృత్తని సుమారు నూటికి 80 మంది భారతదేశంలోని లక్షలాది గ్రామాలలో నివశిస్తూ వ్యవసాయం ద్వారా జీవిస్తున్నారు. ఇటీవలి కాలంలో గ్రామీణ జనాభా పట్టణాలకు తరలివస్తున్నారని మనం భయపడినా 1961 జనాభా లెక్కలు ఇది నిజంగాదని నిరూపించాయి. అందువల్ల భారతదేశం అభివృద్ధికి మనం ఏ కార్యక్రమం తలపెట్టినా అవి గ్రామాల అభివృద్ధికీ, అచట నివశించే రైతుల పాడి-పంటల అభివృద్ధికి సంబంధించి వుండాలి. అవుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుంది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలుకూడ గుర్తించాయి. మన రాష్ట్రం విషయంలో ఇది మరీ నర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌కు మరోపేరు పదుల రాష్ట్రం అని ఈ రాష్ట్రంపై ప్రకృతి సానుభూతి అపారంగా వుంది. కృష్ణ, గోదావరి, తుంగభద్రలాంటి నదులు రాష్ట్రంలో ప్రవహిస్తున్నవి. అవే మనకు అన్నదాతలు. జీవన

రచన;

శ్రీ కె భాస్కరరావు,

జ్యోతులు. విస్తారమై, సారవంతమైన భూములు రాష్ట్రమంతటా వున్నాయి. ఇక మన రైతాంగమో! కాయకష్టానికి వెనుదీయనివారు. భూమిని నమ్ముకుని బంట్లు, అందువల్ల ఆంధ్రదేశపు ఆర్థిక వ్యవస్థ రైతాంగంపైనా వారి పాడి-పంటలపైనా ఆధారపడి వుంది.

మనదేశంలో ప్రజలు ఎంతవరకు వ్యవసాయంపై ఆధారపడి వుంటారో అంతవరకు పశు సంపదకుకూడ ప్రాముఖ్యముంటుంది. పంచవర్ష ప్రణాళికలద్వారా గత పది సంవత్సరాలలోను మనం తలపెట్టిన కార్యక్రమాలలో వ్యవసాయాన్ని మనమెప్పుడూ మర్చిపోలేదు. కోట్లకొలది రూపాయలు వ్యవసాయాభివృద్ధికి, అధికోత్పత్తికి ఖర్చు పెడుతున్నాం. నదులపై పెద్ద ప్రాజెక్టులనుకట్టి సాగరగర్భంలో కలుస్తున్న నీటిని మన పంట పొలాలకు మళ్ళించు కొంటున్నాం. మధ్యరకం, చిన్ననీటి సాగు ద్వారా సాగయ్యే భూమిని వృద్ధిచేసి కొంటున్నాం. వ్యవసాయంలో మేలురకం పనిముట్లను విత్తనాలను, ఎరువులను వాడటమేగాక ఇతర శాస్త్రీయ విధానాల ద్వారా మన ఆహారోత్పత్తిని పెంపొందించుకొంటున్నాం ఇకపాడి విషయంలో ముఖ్యంగా ప్రభుత్వం తలపెట్టిన పాల సరఫరా పథకాలను తెలిసి కొందాం!

పాడి-జాతికి నాడి

పాడివల్ల మనకు బహుముఖ ప్రయోజనం కల్గుతుంది. దానివల్ల ప్రజల ఆదాయం పెంపొందించుకోవచ్చు. స్వల్ప ఆదాయాల వారికిది జీవనాధారం కూడా. ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో పాలు ఎంతైనా అవసరం. ప్రజల ఆరోగ్యం తగినంతగా లేనప్పుడు దేశం అభివృద్ధికి ఎన్నికోట్లు ఖర్చుపెట్టినా వృథా యే. అందువల్లనే "ఈ సురోమని మనపలుంటే దేశ మేగతి బాగుపడునోయ్?" అన్నాడు మహాకవి గురజాడ. ఇపుడు మనకున్న పశుసంపదను తగు విధంగా వృద్ధి చేసికొంటే అందరికీ తగినన్ని పాలు లభిస్తాయి. ప్రతివారికి కూడ అందుబాటులో వుండే పుష్టికరమైన ఆహారం పాలేనన్న సంగతి మనం మర్చిపోకూడదు.

సంపూర్ణాహారం పాలు

పరిగిరోజూ అరకప్పు పాలు క్రమంగా తీసికొంటే డాక్టరు ఇంట్లో అడుగు పెట్టలేడని చెప్పవచ్చు. అంటే ఎటువంటి వ్యాధిరాదన్నమాట. ఇంత ప్రయోజన ముందని తెలిసికూడ మనం పాలవాడకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాం రాను రాను ఇదిమరీ హెచ్చవుతున్నది. పాలలో పనిచేసేరైతు, వ్యాక్టరీలో పనిచేసే కార్మికుడు ఆఫీసులో పనిచేసే వుద్యోగికూడ ఒకటో పదిసార్లుగా కాఫీ గాని,టీగాని త్రాగడానికి ఇష్టపడతాడు గాని అరకప్పు పాలు తాగడమంటే అనాగరికత అనుకుంటాడు. అందువల్లే ఇది కలియుగం కాదు కాఫీయుగం అంటాడు నామిత్రుడొకడు. సాధారణంగా మనం పిల్లల జబ్బులకోసం ప్రతినెలా చాలా డబ్బు ఖర్చు పెడతాం. ఐనా పిల్లలకు తగినన్ని పాలివ్వడంద్వారా వారి ఆరోగ్యం కాపాడడమే కాక మన ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చన్న ఆలోచనే మనకు కలుగదు.

ఈ విషయంలో నిరుపేదలే కొంతవరకు జాగ్రత్తగా వుంటారు. ఈ మధ్య నాలుగు రోజులు మా గ్రామం వెళ్లాను. బంధుమిత్రుల పరామర్శలో ఒక పశువుకు జబ్బుచేసి పాలు ఇవ్వకపోతే ఎట్లు, దున్న బోతులకోసం పెంచబడుతున్నది అందువల్ల పాల పుత్పత్తిపట్ల శ్రద్ధ ఏమాత్రం లేదు. ఈ దేశంలోని మేలు జాతి ఆవులు గేదెల నగటు పాల పుత్పత్తి ఒక్కొక్క ఈతకు దాదాపు 15 వందల పౌన్లు. ఇదే యూరపు దేశాలలో నగటు పుత్పత్తి 3 నుండి 4 వేల పౌన్ల వరకు వుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు తలసరి పాలవాడకం 5.5 ఔన్సులు మాత్రమే. కాని భారతీయ వైద్య పరిశోధనా శాఖలోని ఆహార సలహా సంఘం ప్రతి పౌరునికి తగిన ఆహారానికి 10 ఔన్సుల పాలుండాలని సిఫార్సుచేసింది.

కాబట్టి మీకు కావలసిన దానిలో సగం మాత్రమే లభ్యమౌతోందని ఋజువయ్యింది. ఈ లోపాన్ని భర్తీ చేసే

(మిగతా 6వ పేజీలో)

జానపదగీతాలు

మేలు కొలుపులు

రచన:

శ్రీమతి అవ్వారు సుభద్రమ్మ

అమ్మ చెప్పేది
అబద్ధ మంటావు
నాన్న చెప్పేది
నొప్పు మంటావు

నీ కేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

ఊగు తుయ్యాలలో
ఊగు లాడిస్తూ
ఊగు లాడిస్తూ
బుజ్జ గొలిపాను

నీ కేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

గుక్క పెడుతూను
ఏడుస్తు ఉంటె
జోల పాడిస్తూ
బుజ్జ గొలిపాను

నీ కేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

అక లేస్తున్నప్పుడు
గుక్క పెడతుంటె
కప్పించి - నప్పించి
ఉగ్గు పాలిచ్చాను

నీ కేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

వృష్టిలో-దృష్టిలో
సామరస్యంలో
"అమ్మ" అనే మాటను
నేర్పింప గలిగాను

నీకేమి తెలియును
నా చిట్టితండ్రీ!

నేలమీద ప్రాకాడు
నేలమీద దొర్లాడు
తప్పుకుడుగులేశాడు
పెద్దవాడవైనావు

నీకేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

చందమామతోను
ఊసులాడిస్తూను
వెండిగిన్నెలతోను
కీరాన్నం పెట్టాను

నీకేమి తెలియును
నా చిట్టితండ్రీ!

నవమాసాలుగా
నాలుకలన్నీ
కట్టిపెట్టుకుని
రక్తాన్ని ధారపోశాను

నీకేమి తెలియును
నా చిట్టి తండ్రీ!

నవమాసాలుగా
కడుపులో పెంచాను
చేతికందేవరకు
చంకనెత్తుకున్నాను

నీకేమి తెలియును
నాచిట్టి తండ్రీ!

మరి అమ్మచెప్పేది
నిజమనే అంటావా
నాన్నచెప్పేది
పొసనే అంటావా!

నీకేమి తెలియును
నాచిట్టితండ్రీ!

జర్మనీ శాంతి సంధి ప్రాధాన్యం

జర్మన్ సమస్యను గురించి వి. వెల్‌సోవ్, వి. మిహైలోవ్‌లు జనవరి 19న "ప్రవ్దా" లో ఒక వ్యాసం వ్రాశారు. జర్మన్ శాంతిసంధి చెసుకొవడం ద్వారా జర్మన్ సమస్యను పరిష్కరించేట్లయితే ప్రపంచ వాతావరణం త్వరగా బాగుపడుతుంది. నాజీ జర్మనీ పరాజయం తరవాత ఏర్పడిన పరిస్థితిని జర్మన్ శాంతిసంధి న్యాయబద్ధం చేస్తుంది. పాట్సడమ్ ఒడంబడిక నిర్దేసించిన సరిహద్దులను దృఢీకరిస్తుంది. ప్రతి రహదారులను అదుపులో పెడుతుంది. ఈ సంధిని, యూరప్‌లో సైనికవాద శక్తులు యికముందు యింకా పెరగకుండా అరికట్టడానికి ఒక గ్యారంటీగా పరిగణిస్తుంది సోవియట్ ప్రభుత్వం.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం చాల కాలంవరకూ జర్మనీలో శాంతి సంధి జరగకపోవడంవల్ల ప్రతీకారవాద శక్తులు యీ అవకాశాన్ని ఉపయోగించుకొన్నాయి. పశ్చిమ రాజ్యాల దురాక్రమణ పథకాలు కొత్త ప్రపంచ యుద్ధానికి జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ భౌతిక మూలాధారాలను సృష్టిస్తున్నప్పుడు సోవియట్ దేశంపొదా శీన్యం పనికిరాదు.

సైనికీకరణ విధానంవల్ల పశ్చిమ జర్మనీకి సంభవించే విపత్కర పరిణామాల గూర్చి సోవియట్ యీ వ్యాసకర్తలు యీ సైనికీకరణ సుదీర్ఘ ఎత్తుకు పవుతున్న కొద్దీ అంతర్జాతీయ రంగలలో పశ్చిమ జర్మని పాత్రమరింతపరిమితమవుతుందని తెలియగలారు

బలాధిక్యతా స్థానాలనుండి మరతులు విధించవచ్చునన్ భ్రమతో పశ్చిమ జర్మన్ నాయకులు సామ్యవాద దేశాలతో స్వతంత్రంగా వ్యవహరించే శక్తిని కోల్పోతూ, తమ విలోనంపట్ల అపనమ్మకాన్ని కలిగిస్తూ, జర్మన్ ప్రజల జాతీయ సమస్యా పరిష్కారానికి అడ్డుతగులుతున్నారు. వారు ఆయుధోత్పత్తిని ఎక్కువచేస్తున్న కొద్దీ జాతీయ కర్తవ్యాలనుసాధించలేకపోతుందన్నారు

నాటో దురాక్రమణ రాజకీయ వేత్తల నమనరిస్తూ జాన్ స్వతంత్ర జాతీయ విధానాన్ని అనుసరించే అవకాశాన్ని పోగొట్టుకుంటున్న దని సోవియట్ దేశం చేసిన హెచ్చరికలు సరియైన పని జీవితమే ధృవీకరిస్తున్నది. నాటో దేశాలు సర్వదా జర్మనీ ఐక్యతను వ్యతిరేకిస్తూనే వచ్చాయి.

సోవియట్ దేశానికి జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌ల మధ్య సంబంధాలగూర్చి చెబుతూ యీ వ్యాసకర్తలు యీ సంబంధాలు నిజంగా బాగుపడి వుండేవి ప్రశ్నారు ఈ సంబంధాలను బాగుచేయడానికి ముఖ్యంగా ఒక అంగీకారయోగ్యమైన ప్రతిపదికపై జర్మన్ శాంతి సంధికి సంబంధించిన సమస్యా పరిష్కారానికి తొలిపిర్యత్నం వాటిలో అభివృద్ధియవడానికిపోలియట్ ప్రజలు శాయశక్తులా ప్రయత్నించడానికి సిద్ధంగా వున్నారు. అయితే జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ కూడా పరిస్థితిని ధైర్యంగా అంచనా వేసి, పశ్చిమజర్మన్ ప్రజల ప్రయోజనాలను గుర్తించి శాంతిని ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు కృషి చేయాలని పూనుకోవలసి వుంటుంది. ఇటు పంగా విధానానికు ఎవరికినష్టం ఉండదు. దీనివల్ల యూరప్ ప్రజలందరికీ లాభం. ప్రపంచశాంతికీ, ఉభయ జర్మనీల ప్రజలకూడా లాభదాయకమే.

స్కెచ్:

ఉత్తరం

"....వాళ్ళకు ఎన్ని ఇబ్బందులు ఉండి పంపించలేకపోయారో ఎమో పోనీ నీపైనా వెళ్ళితనుకు రాకూడదా? శారదను" అని పోర్దుస్న తిరిగిపోర్రం ఖించింది శాంతమ్మగారు. ఆఫీసుకు వెళ్ళాలని హడావిడిగా బూట్లు తోడుక్కుంటున్న రాధాక్రిష్ణమూర్తి ఆ విషయం అసలుకను ఆలోచించనట్లే అవుపడుతూ ఇప్పుడేమి తొందర వచ్చిందే మిటి పేచ్చినప్పుడే వస్తుంది. ఉండనీయ్ ఎంతకాలం ముంటుందో పుట్టింట్లో అన్నాడు. కొడుక్కు కాఫీ యివ్వాలని గ్లాసుచేతులో పట్టుకొని నిల్చున్న శాంతమ్మగారు వెంటనే అందుకొని "అదేమిటాయ్ నాయనా అలాఅంటావు. ఇంతఇంట్లో గంపెడు చాకిరి నేనెలా చేసుకుంటాను తమ్ముళ్ళరూపీకూ తెల్లవారే నరికి వంటచేసి పెడటం నాకిం కంత కాలంపట్టేతనవుతుంది. ఎల్లుండివరకైనా దానిని తీసుకరాకుంటే తిరిగి మూఢమి వెళ్ళేవరకూ పంపించరు. ఈ చాకిరీ చెయ్యటం నా చాతకాదు. నీయిష్టం. అంటూ ఇంట్లోకి పోయింది.

మూర్తికి, ఈఆలోచన ఎప్పటినుండో లేకపోలేదు. అయితే ఆ మాటకాస్తా శాంతమ్మగారినోటినుండి వస్తేనే బాగుంటుందని ఎదురు చూస్తున్నాడు. ఆదినం ఏ సుభసమయం ఆసన్నమైనందుకు మనసులో సంతోష పడుతూ సరె!! రాత్రికే వెళతానని తల్లికి చెప్పి బయట పడ్డాడు

ఎట్టి పరిస్థితులలో నైనా రాత్రికి అత్తగారింటికి వెళ్ళాలని నిశ్చయించుకున్నమూర్తి ఆఫీసులో చకచకా పైళ్ళు తిరగేస్తూన్నాడు. కాని అతని మనసుమాత్రం పైళ్ళమీదలేక రెండు ఆలోచనలతో సతమత మవుతున్నది. ఒకటి సెలవు దొరుకుతుందాఅని రెండవది విటమిన్ యం. (డబ్బు) అసలు యిదేముఖ్యమైంది. పైళ్ళు ప్రక్కకు నెట్టి తీవ్రంగా ఆలోచించాడు. ఏమీ తోచటం లేదు. అతని ఆలోచనలకు అంతరాయం కల్పించిన సైరన్ ఒంటి గంటయిందని గుర్తుచేసింది.మెల్లగా లేచి మేనేజర్, శేఖర్ దగ్గరకు వెళ్ళాడు. అప్పుడే శేఖర్‌కూడా టిఫిన్‌కేందుకు బయటకు రావటానికి సిద్ధమవుతున్నాడు. యిద్దరూ కలిసి క్యాంటీన్‌లో దూరారు. అక్కడ చేరినతోటి గుమస్తాలంతా ఫలహారాలు ముగించుకొని ఎవరికెక్కడ గొడవవారు పరస్పరం చెప్పుకుంటూ సంతృప్తి పడుతూ సిగరెట్లు పీకుతున్నారు. మేనేజరు లోపలికి వెళ్ళేవరకూ వారు తమ సంభాషణలన్ని ఆపుచేసి అతను తైస్పించుకున్న ప్లేటు వకోడిగద్దల్లా తలావకటి తన్నుకు పోయారు అదివారికి రోజూ అలవాటే వారి అన్యోన్యానికది నిదర్శన. కాఫీ తాగుతూ తన విషయాన్ని విడమరచి చెప్పాడు శేఖర్‌కు మూర్తి యివ్వటికైనా నీకు బుద్ధివచ్చినందుకు సంతోషం భార్యను తీసుకొచ్చుకుంటానంటే ఎందుకు నవాయం చేయరు. అంటూ మెల్లగా జేబులో నుంచి రూపాయలు తీసి సినిమాలకో తాగుడుకో తగలెయ్యటానికి కాదుగదా! అని హార్యంగా ఒకమాటని రూపాయలు మూర్తికి యిచ్చాడు శేఖర్.

* * *

గదిముందు నాలుగుసార్లు పచార్లుచేసి ఎవరూ లేకుండాయాలి లోపలికి వెళ్ళి సవినయంగా నమస్కారం చేసి ఆఫీసరుకు సెలవుచీటీ యిచ్చాడు మూర్తి. అదిచూచి నీకు సెలవు యివ్వటానికి నాకు ఏ అభ్యంతరమూ లేదు కానీ, ఆర్థిక సంవత్సరం అయిపోయింది. కాబట్టి పని ఎక్కువఉండే ఈ సమయంలో- సాబ్‌నీకు సెలవు మంజూరీ చేస్తాడా అని అంటూ ఆకాయితంపై ఏదో వ్రాసి తనపై అధికారికి పంపించాడు అయితే సెలవు యిచ్చే అధికారం అతనికి లేకపోతే అతను అవసరం అనుకొన్న ప్రతికాయితం పైఅధికారికి పంపే అధికారం అతనికి ఉన్నది కనుక తను చెడ్డవాడు అనుపించుకోవటం ఏఅధికారికి యిష్టం లేకపోయినా క్రింది వారికి ఉపకారం చేస్తేపైవారి మన్నన లభించదు కాబట్టి కొంచెం తెలివితేటలను ఉపయోగిస్తేతనమంచీ దక్కుతుంది. తనకేదో ఉపకారం చేశాడని ఎదటివాడూ సంతృప్తి పడుతాడు. పెరసి రావలసిన అసభ్యాతిశాస్త్రం పైవాడికే దక్కుతుంది. ఇదే పరిపాలనలో ఉన్న టెక్నిక్ అందరూ అవసుల్లో కాయితాలు కదలడంలేదంటారు. ఎం

రచన:

ఆదిరాజు వెంకటేశ్వరరావు

దుకు కదలవు చకచకా కదుల్తుంటాయి కానీ, వాటిగమ్య స్థానానికి చుట్టూతిప్పి పంపబడుతవి. కాబట్టి అవి ప్రయాణం చేయవలసిన దూరం ఎక్కువౌతుంది. అందుకని ఆలస్యం అనివార్యం 'మ్యాజిక్'నే పతిష్టమైన పరిపాలన అనికూడా కొందరు అంటారు.

పైసర్దుకొంటూ కూర్చొన్న ఆఫీసరుకు మరొక నమస్కారం చేసి మూర్తి బయటికి వచ్చాడు. ఈ పరిస్థితంతా చూస్తే అతనికేమి తోచలేదు. పెద్దయ్యగారు మూడురోజుల నుండి దరాలో ఉన్నారు. వారు ఎప్పుడు వచ్చేదీ ఎవ్వరికీ తెలియదు. వారి టి. ఎ బిల్లు ఈ నెల్లో యింకా వందరూపాయలయినా కాలేదు!! తనకు సెలవు కావలసింది రేపే కాబట్టి వారు వచ్చేదాకా వేచి ఉండే అవకాశం లేదు.

ఆ విషయం స్వచ్ఛంగా కలవుదరభాస్తులో వ్రాయకపోలేదు కానీ....

మూర్తి పరిపరి విధాల ఆలోచిస్తున్నాడు. ఎంతోకాలం నుండి ఎదురుచూడగా మొదటిసారిగా కాపురానికని వచ్చిన తన భార్యను మూడవరోజే తీసుకొళ్ళారు పుటింటివాళ్ళు ఎవరికో ఉపద్రవం వచ్చిందని. ఈ మూఢమి మూఢ ఆచారాలు తనకు తెలిసిఉండబట్టే ఎప్పుడు వంపించేది తెలుపుతూ తిరుగుటపాలో సమాధానం పంపమని బావమర్దికి ఉత్తరంవ్రాశాడు మూర్తి వారం రోజుల క్రితమే కానీ ఈరోజుకూడా పోస్టుబంట్రోతు తన ఉత్తరాలేమీ తేలేదు.

అప్పటికే అయిదు గంటలయింది. అయిదున్నరకి బండి బయలుల్దేరుతుంది. ఏదైతే అవుతుందని సాహసించి సుహృదయుడు స్నేహశీలి, సర్వప్రియోభిలాషి మేనేజర్ శేఖర్ అశీర్వాదములతో బయల్దేరాడు మూర్తి. అతను చాలా న్యాయశాలి ధైర్యశాలి.

అత్తగారింటికి వెళ్లే సరికి అంతా అతన్ని చూచి ఆశ్చర్యపడ్డారు. మూర్తి కేమీ అర్థం కాక నిర్ఘాంతపోయాడు. మేనమామగారి ఇల్లే అవటంవలన అతను తెప్పరిల్లుకొనటానికి అల్పేపమయింపట్టక బావమర్దిని తిడుతూ ప్రవేశం ప్రారంభించాడు మూర్తి.అతని కోపం వారికేమీ అర్థంకాలేదు. కొంతసేపటికి మామయ్య వచ్చిన తరువాత ప్రశాంతత ఏర్పడింది. శారదను ఆరోజు ఉదయమే పంపించామనీ ఈ విషయం తెలుపుతూ నాలుగు రోజుల క్రితమే ఉత్తరంకూడా వ్రాశానని మామయ్య చెప్పాడు. చిన్నప్పటి నుంచి మామంటే గౌరవం అయిన మాటంటే విశ్వాసం ఎక్కువ మూర్తికి.

అతను తనను కాపే నమ్మలేక పోయినాడు ఆశ్చర్యం!! తపాలాశాఖ అసమర్థత ఇంకా అంకా కాదు. వచ్చి

(మిగతా 6వ పేజీలో)

ఈ శతాబ్దపుతెనుగుకవిత

(4వ పేజీ తరువాయి)

వంటివి వందలు చూపించవచ్చు.యినన్నీ ఎవరో ఒకరు మొదలుపెడితే వరుసగా సాగిన అనుకరణలు కావు ఆధునిక కవిగుండెలోని ఆవేదనలు. కానొక కొత్తమలుపుకొన్నానన్నదే ధీమా. అది అంత ఘట్టివదజాలంతో గాని స్ఫుటంగా ప్రకటన కాదని నమ్మకం. చివరకు కృతి యివ్వడంలోకూడా ఆధునిక కవి తన కావ్యాన్ని ఏ "శశి వికసించిన శారద నిశిధమున కానబడిన నీరదము తకో, దేశమాతృముక్తి సాధన సమరంలో ఆత్మార్పణ చేసిన వీరులకో అంకితం చేస్తాడు. అంటే అంతగా కాదాత్మసం పొందుతున్నాడన్నమాట అలాగే కొత్త అలంకారాలకోసం వెతకడం. పూర్వ కవి సమయాలను కాదని నూతన పదబంధాలు శబ్ద చిత్రాలకోసం తహతహపడడంకూడా యివన్నీ యీ శీఘ్రతను సాధించటానికిచేసే యత్నాలే.

మొత్తంమీద సానుభూతితోచూస్తే. ఆధునిక యుగంలో, కవిత్వపు వివిధ శాఖలలో ఒక విమూతన వృక్షి జరుగుతున్నట్లు కనిపిస్తుంది. కొందరు అంగీకరించకపోయినా, యీ యుగంలో జరుగుతున్నది- యిదికొత్తే.

ఆధునిక యుగంలో కవిలో కల్గిన యీ సాంఘిక స్పందన (సోషల్ ఎవేర్ నెస్) వ్యక్తపరిచటానికి కవిత్వంలోని పూర్వరూపాలు చాలవనా కొత్త రూపాల కోసం దేవులాట అనే వ్రశ్న వుంది. కొత్త రూపాలు వస్తున్న మాట నిజం: కనిపిస్తూనే వుంది. ఛందస్సు, భావవైఖరి, శబ్ద వ్రయోగ వ్రాయిణ్యం మొదలైనవి మారుతున్నాయి. సృష్టిలో పాతరూపాలు పోయి కొత్తవి రావటం సహజం. పాతరూపాలు యీ సవ్యవైతన్యాన్ని ప్రకటించలేకపోయాయనేది సత్యం. ఆధునిక జీవితాన్ని పాత ఛందస్సులలో విజయవంతంగా వ్యక్తీకరించిన కావ్యమేదీ యింత వరకు లేదనే చెప్పొచ్చు. అసలు ఆ పద్ధతికి అలవాటు పడిన కవులు ఆ ప్రయత్నం చేయడం కూడా అరుదే చేసిన కొలది ప్రయత్నాలు వ్యర్థ మైనాయి. శివభారతం వంటి చారిత్రక ప్రాధాన్యగల కథావస్తువును చక్కగా వ్యక్తీకరించారు. కాని సమకాలీన జీవిత చిత్రణలో విఫలులయ్యారు. పోతే యింత వరకు వచ్చిన నూతన కవితారూపాలు విజయం పొందాయా అంటే అదీ అనుమానాస్పదమే. ఈ వన్నీ యింకా ప్రయోగాలుగా, ప్రారంభ ప్రయత్నాలుగానే సాగుతున్నాయి. మరి కొంత కాలం వేయిండడం అవసరమని పిస్తున్నది. నడక సరిగ్గా వుంది కాబట్టి గమ్యాన్ని చేరుతుందనే ఆశిద్దాం.

అదుపు లేకుండా పెరుగుతూ వస్తున్నవి. ఇవి ఎక్కువగా పాలకులు, ధనికులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ఇతరులు ఎక్కువ ఖర్చుపెట్టే వస్తువులు. ఇవి ఎక్కువ ఖర్చుపెట్టే వస్తువులు కనుక ఇవి ఎక్కువ ఉత్పత్తి అవుతున్నవి. ఇవి ఎక్కువ ఉత్పత్తి అవుతున్నకొద్దీ ఆర్థికవ్యవస్థ మీద ఒత్తిడి పెరుగుతుంది

కాళిదాసు కమనీయత

(4వ పేజీ తరువాయి)

పాళము నొందినది. ఒక యతుడు అధికార మదోన్మత్తతచే. ప్రభువగు కుబేరుని దిక్కరించిన ఫలితముగా ఒక యక్షుడు కాంతనెడబాసి కాంతారములనివసింతువుగాత యని శాపదగ్ధుడై శాపమిరి వాక్రియించి వర్షఋతువున కాపాడ కు. ప్రతిపక్షనాతు మేఘోదయమును జూచి కామ పీడితుడై, తన క్షేమమును మేఘుని ద్వారా యక్షపురిలో గల తన ప్రియురాలికి పంపనించి అటకు మార్గము నిర్దేశించెను. చివరకు ప్రేయసి ప్రియులు కలియుదురు. వాల్మీకి రామాయణములోని పర్ణఋతువర్ణనము. సీతా సందేశము ఋతుదృశ్యమును పొందినవి కాళిదాసు వాల్మీకిని అనుసరించెనా ! అనుపించును. కాని అనన్య ప్రతిభ గల యీ కవి అన్యానుకరణ యవసరములేదనియే భావించు. ఈ గ్రంథము - పూర్వ - ఉత్తర భాగములుగ నున్నది. ఇందలి వృత్తములన్నియు మందాక్రాంతములు. ఈ గ్రంథమును నేను వచన రూపమున "యక్షవిరహము" యను పేరుతో 1951 లో రచించి పీఠికలో కవి శిల్పిశాదమూల్య విషయములు గుప్తపరచి, వలువురు పండిత ప్రకాండ్రు లభిప్రాయములు స్వీకరించి యుంటిని. ధనాశావము నా గ్రంథము నేటికినిన ముద్రితమగుగ మన్నది. "శిల్పర్" అను ఒక ఆంగ్ల కవి ప్రాసిన "మేరీస్టువర్ట్" అను పేరుగల గ్రంథము ఈ గ్రంథముతో తుల్యముగా మన్నది. ఈ గ్రంథానుసరణములు. అనుకరణ - అనువాదములు- బహురూపముల లోకములో ప్రచారమునమన్నవి దీనినిసింహళము, తిబెత్తు భాషలలోని కనువదించిరి. ఇందు వైదర్భి గౌడి రీతులు రెండును గోచరించును. అలంకారికులు ఇందలి పద్యముల వాదించిరి. 12 వ శతాబ్దిలో ధోయికుడను కవి "పవన దూతము" అను పేరుతో ఈ కావ్యమునే పూర్తిగ అనుకరించెను ఇదు భూగోళ జ్ఞానమున్నది. హంస పూజ్య పదాంకదూత - కీర సందేశము శుకయార సందేశాలు పూర్తిగ దీనిని అనుసరించినవే.

కుమార సంభవము

17 సర్గలు గల యిది మహాకావ్యము ఇందు పార్వతి పరిచర్య - తపస్సు - పరీక్షి లాపము - సప్తర్షి రాయభారము తత్పరిణామ కళ్యాణము - పార్వతి శివుల సంగమము - కుమారోదయము - తారకాసురవధ - మొ॥ నవి రసవత్తరముగ వర్ణించబడెను. ఇందు వర్ణించబడిన జగత్పితరుల రతివర్ణన మనుచిత మనికొందరు. ఆ విషయము గ్రంథకారుతులవే యున్నది గాన నుచితమని కొందరు వాదించుకొనుచుండి. దీనివిధవ ప్రాసినదే రఘువంశమని కొందరు మొదటి రచనయే రఘువంశమని కొందరు చెప్పుకొనుచుండిరి.

రఘు వంశము

దిలీపి. రఘు - అజ-దశరథ రామాదులు - వారి పుత్ర పౌత్ర ప్రపౌత్రాదులు, విక్రమాదు లిందువర్ణించ బడెను. ఇందు జాగ్రఫీకలదు. ఇందు 19 సర్గలు కనుపించుచున్నవి. ఈ కథ పూర్తికాలేదని కొందరి వాదము.

ఇకపోతే, ఈ కవిచే రచింపబడిననివి చెప్పబడు చున్న కొన్నిటినిట పరిశీలించెదను. జ్యోతిర్విదాభరణము. శత్రు పరాభవము వీటి యందున్న కవనపుశైలి చాలా హీనముగ మన్నది. రఘు వంశాది కవనంబువలె సరళముగలేదు. ఉదాహరణకు ఒక పద్యమును గాంచుడు "అసీత్కశ్యపవంశజోర్కుతనయా శీలాది భాసోద్విజః । శ్రౌతస్మార్తవిచారసార చతురః శ్రీ భాను భట్ట సుధీః । తత్పుత్రో హరిభక్తి నిర్మల తనుః జ్యోతిర్విదా మగ్రణీః । శాస్త్రం శత్రుపరాభ వాఖ్య మకరోత్ శ్రీకాళిదాస కవిః ॥ ఈపద్యమునకు మార్పు దెచ్చి, మెరుగు దెట్టినను దీనిని కాళిదాస కృతమని పండితాగ్రేసరులు సమ్మతించరు. రఘువంశాది కృతికర్త కాళికాదేవి భక్తుడు, ఇందుతాను విష్ణుభక్తునిగ చెప్పుకొనెను, దాన జ్యోతిర్విభరణ - శత్రు పరాభ వాఖ్య గ్రంథములు రెండు కాళిదాస విరుదాంకితుడగు ఒక వైష్ణవ మతావలంబి ప్రాసెననుట ఎంత యసమంజసము. నలోదయ మనునది నారాయణ పుత్రుడు రవిదేవుడు రచించినటుల ప్రాచీన కాలపు తాళపత్రము లందున్నటుల చెప్పుచున్నారు గానదాని విషయమై వాదమే లేదు. ఇక ఋతుప్రహసన విషయమున పూర్వపు ప్రతులలో అంకాన్తమున హరదత్త నామక అపర కాళిదాస విరచితమని గద్యలో కనుపించుటచేత దీని విషయముకూడ దీరినది. ఋతుసంహార విషయమునకూడ అందలి రస-భావ పదసౌష్ఠ వాదులనుబట్టి తన్నామకు డెవ్వరో ప్రాసిరని అభిప్రాయ మిచ్చిరి. ఈతని కృతములని సర్వు లంగీకరించిన, కావ్య నాటకాదులు పరస్పరసంబంధము కలిగి, నీతిశృంగారవినోదవల్లవములతో పఠనము చేయువారికి ఉత్సుకతను రేపుచున్నవి.

5 కాళిదాసుని గ్రంథమునందలి ప్రక్షిప్తములు:

మొదట విల్సన్ పండితుడు మాలవికాగ్నిమిత్రము కాళిదాసునిది కాదనెడి దుమారము లేపెను. విజానికై తే గ్రంథకర్త కాళిదాసే. మిగిలినవానిద్వారా ఆనిర్ధారణ జరిగినది. మేఘ సందేశ ప్రాచీన వ్యాఖ్యలో వల్లభదేవుడు 111 పద్యములు చెప్పెను. మల్లినాథుడు 118 చెప్పెను. ఆ కారణమున కొన్ని శ్లోకములు ప్రక్షిప్తములని చెప్పబడుచున్నవి.

రఘు వంశమును హిల్ బ్రిండ్ మహాశయుడు 18-19 సర్గలు కాళిదాసు చేసినవి కావనియెను. ఈ రెంటి సర్గలందున్నట్టి రసభావోత్కర్ష ముశబ్ద సౌష్టవము- చూచిన పైమాట సత్యమని తోచును. కుమార సంభవములో 9 మొదలు 17 వ సర్గవరకు శైలి కాళిదాసు నిదివలె తోచదు. మల్లినాథుడు 1 నుండి 8 వరకే వ్యాఖ్య ప్రాసెను. అలంకారికులు లక్ష్యములుగా 1 నుండి 8 వరకే గ్రహించిరి. మిగిలిన సర్గములలో మహారాష్ట్రీభాష యందలి అంత పదసాంకర్య ముండుటచే: శైలి కవి యను అంగ్లకవి ఒకరు మహారాష్ట్రీ కవి ఎవరో మిగిలిన సర్గములను వ్రాసెననెను.

నాటకములు

మాలవికాగ్నిమిత్రమునకింతవరకు ఒకే సంస్కరణము దొరుకుచున్నది. విక్రమోర్వశీయమునకు 1 ఉత్తరభారతమున 2 దక్షిణభారతమున రెండు సంప్రదాయ సంస్కరణలు కలవు. మొదటిది దేవనాగరిలిపి. రెండవది దక్షిణాపథ - భాషా అవిలోనున్నది. రంగనాథ- కాటయలేములు దీనికి టీక వ్రాసిరి. ఉత్తర ప్రతిలో దీనిని తోటకమనియు దక్షిణ ప్రతిలో దీనిని నాటకమనియు, చెప్పిరి. శాకుంతలమునకు 1 వంగభాష- 2 దేవనాగరి- 3 కాశ్మీరి భాష 4 దక్షిణభారత భాషమొత్తము 4 సంస్కరణలు కలవు. వంగభాషలో 221 పద్యములు- శంకర- చంద్రశేఖరు టీకలున్నవి. దేవనాగరిలో 164 పద్యములు - రాఘవభట్ట టీకాకలవు. రాజశేఖరుడు నంగసంస్కరణ మంచిదనెను. బైబరు మహోదయుడు దేవనాగరిది ఉత్తమమనియెను.

కివికాలము:

ఈ కవి కాలమును గురించి పలువురు పలు అభిప్రాయము లిచ్చుచుండిరి. ప్రాచీనులు క్రీ. పూ. 1 వ శతాబ్దమందురు. ఇందుకు వారు చెప్పెడి యుక్తులు. 1 శుంగరాజవంశ వర్ణన - ఈ వంశము వారిని గూర్చి చారిత్రికులకు తెలియదు. ఈ కవికి ఆ వంశ పరిచయము కలదు మాలవికాగ్నిమిత్రనాటక నాయకుడీవంశస్థుడే. 2 "విట" ముద్రయందు లేడిని తరుముచున్న ఒక రథారూఢరాజు చిత్రము కలదు దీనినే స్మరింపచేయుచున్నది శాకుంతలము. ఈ చిత్రము శుంగరాజధానిలో దొరికినది. ఆ వంశము మేరు ఇపుడులేదు 3. ఈ కవి రచన మహాభాష్యకర్త పతంజలి రచనతో తులతూగుచున్నది. 4. పేలవ పరమేష్ఠి శబ్దములు అతి ప్రాచీనములు. వాటిని యీ కవి ఉపయోగించెను. 5. ఛందోమాత్రైక గోచర శబ్దముల నవయోగించెను. ఇవి వేద శాలము నాటివి. 6. కాళిదాస - అశ్వఘోషులు సమకాలికులని ఒకరి నొకరు చెప్పుటచే కొందరుకు తర్కము చేయుచుండిరి. అశ్వఘోషశైలి ఎట్లు కృత్రిమమో అట్లే కాళిదాసునిదని కొందరి వాదము. 7. హాలుని కథల్లో విక్రమార్కుని చెప్పెను. 8. శాకుంతలములో బౌద్ధ ధర్మానికి స్వల్ప ప్రవేశమున్నది. "ప్రవర్త తాంప్రకృతి హితాయ పార్థివః, "పర స్వ తీ శ్రుతిమహతాం మహీయతాం॥ అని చెప్పెను. ఈ పై కారణములను సమీకరించి; క్రీ. పూ. 57 వత్సరమున కాళిదాసున్నటుల ఒకరి వాదము. (2) 544 సం॥ లో విక్రమాదిత్యుడు హూణులను ఓడించిన కారణముగ కాళిదాసు తన నాటకమున "పురూరవోర్వశీయ మనుటకు బదులు" విక్రమోర్వశీయమని ప్రాసెననియు: గనుక కాళిదాసప్పటి వాదనియు ఒకరివాదము. అయితే: "పురూరవునకు "విక్రముడనె పేరున్నటుల పద్మపురాణము చెప్పుచున్నది. గనుక యీ వాదము నిలుచుటలేదు.

(3) రఘు మహారాజు నిజయాత్ర మార్గము - రాముని విజయ యాత్ర మార్గము - మేఘ సందేశ మార్గ వర్ణనలు - గుప్త కాలమునాటి పరిస్థితులను తెలుపుచున్నవి గాన యీ కవి అప్పటి వాడందురు. ఈ వాదన లన్నిటిలోకి మొదటి వాదనే శాస్త్ర సమంజసముగ నున్నది. విక్రమాదిత్యుడు - విక్రమార్కుడు ఒక్కరుకారు. విక్రమాదిత్యుడే గుప్త వంశీయుడగు సముద్రగుప్తుడని అందురు. విక్రమార్కుడయితే చంద్రవంశీయ క్షత్రియుడు. దానిచే రెండవ, మూడవ వాదములు నిలుచుటలేదు.

7. కాళిదాసుని ధర్మబుద్ధి ;

ఈ కవి సంపూర్ణముగ హిందూధర్మ ప్రతినిధి. చాతుర్వర్ణ్యాశ్రమ ధర్మములు ఇతనియందు గోచరించును. "శైశవేభ్యస్త..... తమ త్యజాం" ఈ పద్యములో స్పష్టపరచెను. ఇతని యభిప్రాయములో ధర్మార్థ కామమోక్షములే పురుషార్థము. ఈ విషయమును తన గ్రంథములలో అచ్చటచ్చట నిరూపించెను. "క్షత్రియ కన్యాళులు ఏపా అని దుష్యంతునను. రాజసభలో వర స్త్రీళులు ఏపా" అని యు పలుకును. కామానురాగములందు "తప సారాగో విళుధ్యతి" అనును. నాయికా నాయకులగు శకుంతలా దుష్యంతులు ఆత్మశుద్ధి పొందియే కామ భోగములను భవింతురు. శివుడు పార్వతితో" .....తవాస్మిదాసః। క్రీతస్తపోభిః ॥ అను. త్రిమూర్తులు కవి దృష్టిలో ఒక్కరేలోకైక గురువు.

(5 వ పేజీ తరువాయి)

టందుకు ఈ రంగంలో విశేషంగా ప్రయత్నం జరగాలి.

ప్రభుత్వ కృషి

మొదటి ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రాంతంలోని పట్టణాలలో పాల సరఫరా సహకార సంఘాల ద్వారా రోజుకు 5 209 మద్రాసు మెషరపాలు పుత్పత్తి అయ్యేవి. పాడి పశువులను కొనుక్కునేటందుకు పాల సరఫరా సంఘాలకు అప్పులివ్వబడ్డాయి. మేలు జాతి పశువ్యాప్తికి కొన్ని సంఘాలకు ఆర్థిక సహాయం చేయబడింది. అదే కాలంలో తెలంగాణాలోని రాజేంద్ర నగర్ లోగల పశు సంవర్ధక పాల కేంద్రాలు అభివృద్ధి చేయబడ్డాయి.

రెండవ ప్రణాళికలో

పాలనిల్వకు, పాల సరఫరాకు రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రాంతంలో రు. 38.63 లక్షలు, తెలంగాణాకు 26 36 లక్షలు మొత్తం రు. 64 99 లక్షలు కేటాయింపబడినవి.

ఈపథకాలలో విశాఖపట్నం, రాజేంద్ర నగర్, కరీంనగర్ లలో గల పాలకేంద్రాలను అభివృద్ధిచేయడం. హైదరాబాదు-సికింద్రాబాదు జంటనగరాలకు, విజయవాడకు పాలసరఫరా సౌకర్యాలను పెంపొందించడం, పశుగ్రాస క్షేత్రాలను ప్రారంభించడం. పాల ఉత్పత్తి అభివృద్ధి సంస్థ స్థాపించడం, పాలనిల్వ విషయాలలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం, వున్న పాలసరఫరా సహకార సంఘాలను అభివృద్ధి చేయడం. పట్టణాలలో పాల సరఫరాను అధికం చేయడానికి కొత్త సంఘాలను ప్రారంభించడం మొదలైన కార్యక్రమాలు చేర్చబడినవి. ప్రణాళిక అంతానికి మొదట్లోవున్న 5 209 మద్రాసు మెషర్లరోజు వారి పాలపుత్పత్తి సహకార సంఘాలద్వారా 10 వేల మద్రాసు మెషర్లకు పెరిగింది.

మూడవప్రణాళికలో

భారతదేశంలో పాలనిల్వ కార్యక్రమం చాలకాలంనుంచి నిర్లక్ష్యం చేయబడింది. ఈ లోపం పూర్తిచేయడం ఒకటి, రెండు ప్రణాళికలలోనే కాదు. అందువల్ల మూడవ ప్రణాళికలో మొదటి రెండు ప్రణాళికలలో చేపట్టిన కార్యక్రమాలను, కొనసాగించి, కొత్త ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేయడం అవసరం. ఇందుకు స్వచ్ఛమైన పాలు అధికంగా పుత్పత్తి కావాలి. ఉత్పత్తి దారులకు, కొనుగోలుదారులకు కూడ తగినధర గిట్టుబాటయ్యేటట్లు చూడాలి. పశువులకు తగిన ఆహారం ఇవ్వడంవల్ల పాల పుత్పత్తిని 40 నుండి 50 శాతానికి పెంచవచ్చు. ఇందుకు ఆంధ్రలో రెండు, తెలంగాణాలో రెండు విస్తరణ కేంద్రాలు రు. 25 లక్షలతో ప్రారంభింప బడతాయి. ఈ కేంద్రాలలో రైతులు తమ పశువులను శాస్త్రీయ వర్ధనులలో పెంచడం, మేలు జాతి పశువులను తయారుచేయడం, తగువిధంగా మేపడం మున్నగు విషయాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఉద్యోగులకు పశుపోషణలోని ఆధునిక పద్ధతులపై దేశంలోను విదేశాలలోను శిక్షణ ఇవ్వబడుతుంది. మూడవ ప్రణాళికలో ఇందుకు రు. 2 లక్షలు ఖర్చవుతాయి. పాలజాతి పశువులను ఖరీదు చేసేటందుకు ఉత్పత్తి దారులకు రు. 25 లక్షలు అప్పుగా ఇవ్వబడుతాయి.

రెండవ ప్రణాళిక అంతానికి సమగ్ర పాల సరఫరా పథకం క్రింద నాల్గు కార్యక్రమాలున్నాయి. వీటిలో కర్నూలు, గుంటూరు పాల సరఫరా విభాగాలు రెండింటికి రు. 1.20 లక్షల చొప్పున ఖర్చవుతుంది. మిగిలిన రెండింటిలో ఒక్కొక్క దానికి రు. 5 20 లక్షలు ఖర్చవుతాయి. మూడవ ప్రణాళికలో పుద్దేశింపబడిన పాల పుత్పత్తి దృష్ట్యా చిత్తూరు, నెల్లూరులోని పాల సరఫరా విభాగాలకు యంత్రపరికరాలు, నీల్బంది అందచేయబడతాయి. ఇందుకు మూడవప్రణాళికలో ఖర్చు రు. 10 లక్షలు. విజయవాడ, హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలలో పాల సరఫరాను పెంపొందించే టందుకు మిత్ర రాజ్య సమితి (యునిసెఫ్) తోడ్పాటుతో సమీకృత పాల సరఫరా పథకం తయారు చేయబడింది. ఇందుకు విజయవాడా పథకానికి రు. 109 50 లక్షలు. జంట నగరాల పథకానికి రు. 64.50 లక్షలు కేటాయింపబడుతవి. 'యునిసెఫ్' నుండి పరికరాల రూపంలో రు. 78.00 లక్షల వరకు సహాయం లభిస్తుంది. హైద్రాబాదు, విజయవాడలో అమలు పరచే ఈ పాల పథకపు ముసాయిదాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ఆమోదించిన తరువాత ముసాయిదాలో నిర్దేశించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలను అమలు పరచడానికి తగుచర్యలు తీసికొంటారు.

ఈ సమీకృత పథకంవల్ల కలిగే ఫలితాలు:-

1 విజయవాడనుండి హైద్రాబాదుకు పాలు లేవడం, విజయవాడ, గుంటూరు పట్టణాలలో పాలు సరఫరా చేయడం. విజయవాడలోని మిగులు పాలతో 11 వందల మెట్రిక్ టన్నుల పాలపొడి తయారుచేయడం ప్రతిరోజూ 50 వేల మీటర్ల పాలు సరఫరాచేసే ఒక పాల కేంద్రాన్ని హైదరాబాదులో నెలకొల్పడం, ఈ సరఫరాను మున్ముందు రెండున్నర లక్షల లీటర్ల వరకు పెంచడం.

2. పాలు సేకరించి చల్లబరిచే నాల్గు శీతలకేంద్రాలతో ఒకవిభాగాన్ని విజయవాడలో నెలకొల్పడం. దీనివల్ల విజయవాడలో ప్రతిరోజూ 1,25,000 లీటర్ల పాలు సరఫరా చేయడానికి వీలవుతుంది. మున్ముందు ఈ సరఫరాను రెండున్నర లక్షల లీటర్లకు పెంచవచ్చు.

ఈ పథకంవల్ల ప్రభుత్వానికి దాదాపు రు. 8.6 కోట్ల ఖర్చు అవుతుంది. రు. 78 లక్షల విలువ చేసే యంత్ర పరికరాలను "యునిసెఫ్" సరఫరా చేస్తుంది, 1963 నవంబరునుండి పాల పుత్పత్తి ప్రారంభం అవుతుంది.

సమీకృత పాల సరఫరా పథకానికి నాందిగా హైదరాబాదు, విజయవాడలలో రు. 8 11 668 ల ఖర్చుతో ఒక పైలట్ పథకం 1959-60 సంవత్సరంలో మంజూరు చేయబడింది. విజయవాడ, హైదరాబాదులలో ఈ ప్రాజెక్టును నెలకొల్ప డానికి "యునిసెఫ్" ప్రతినిధి ఎన్నిక చేసినస్థలాన్ని సేకరించడానికి ప్రభుత్వ ఆమోదం లభించింది.

ఈ పథకాన్ని అమలు జరిపేటందుకు 1961-62 సంవత్సరానికి అనావృత వ్యయం క్రింద రు. 14 61,600 లను ప్రభుత్వం మంజూరు చేసింది. సమీకృత పాల సరఫరా పథకం అమలుకు సంబంధించిన అన్ని విషయాలలో ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఒక పాల సలహా సంఘాన్ని ప్రభుత్వం ఏర్పరచింది,

హైదరాబాదులో పాలపాకెట్టు-వివరాలు

పాలద్వారాధనార్జన గతంలో అంతగా లేదు. సాంఘికాచారాలు, పాలు ఎక్కువకాలం నిల్వవుండకపోవడం తగినవికిత్సయవసతులు లేకపోవడం పశువైద్య సహాయలోపం పాలవుత్పత్తిని నిరుత్సాహపరచాయి. పాడిపశువులు నిర్లక్ష్యం చేయబడ్డాయి. అందువల్ల గ్రామీణ ఆర్థికవ్యవస్థ దెబ్బతింది, ఈ పతనం తొలిగా పశువుల్లోను తరువాత మనుషుల్లోను చివరకు దేశ ఆర్థికవ్యవస్థలోనూ ప్రతిఫలించింది. దేశంలో తలసరి పాలవాడకం 5.5 ఔన్సులకు దిగజారిపోయింది.

ఇది అన్ని దేశాలకంటె బహుశ తక్కువకావచ్చు. ఇతరదేశాల ప్రమాణాన్ని చేరేటందుకు మనమెంతో కృషి చేయవలసివుంది.

ఐతే పాలకు గిరాకీలేకపోలేదు. తగిన ధరచెల్లించి కొనగల ప్రజలున్నారు. వారు పట్టణాలలోనే అధికంగా వున్నారు. కాని పాలవుత్పత్తి పట్టణాలకు ఎంతోదూరంలోవున్న గ్రామాలలో జరుగుతుంది. గ్రామంలో వుండే ఈ ఉత్పత్తిదారునికి పట్టణంలో వుండే కొనుగోలుదారునికి లంకె ఎలా కుదురుతుంది. ఈ సమస్యను పరిష్కరించేటందుకే హైదరాబాదులో ఒక పాలసరఫరా పథకంప్రవేశపెట్టబడింది.

ప్రజాధిగ్యానికి గ్రామీణదాయానికి పాలు తోడ్పాటును మన ప్రభుత్వం గుర్తించి కేంద్రప్రభుత్వం యునెసెఫ్ ల సహాయంతో ఒక సమగ్ర పాలసరఫరా పథకాన్ని తయారుచేసింది. దీనవల్ల హైదరాబాదు, విజయవాడ, గుంటూరు పట్టణాలకు రోజుకు దాదాపు 4 1/2 లక్షల సేర్లపాలు అందజేయబడతాయి. ఈ ప్రాజెక్టుకుఖర్చుసుమారు రు4కోట్లని అంచనా. ఇది పూర్తయ్యాక భారతదేశంలోనేగాక మొత్తం ఆసియాలోనే పెద్దవాటిల్లో ఒకటి గావుంటుంది. ఈ ప్రాజెక్టు "సమీకృత పాలపథకం" పేరిట హైదరాబాదులో స్థాపింపబడుచున్నది. ఈ ప్రాజెక్టుకు నాందిగా ఒక పైలట్ పాలసరఫరా కార్యక్రమం 25-7-1960 న ప్రారంభింపబడింది. 1961 ఆగస్టునాటికి ఈ పథకంక్రింద సుమారు 40,00,000 పౌనులపాలు హైదరాబాదులో సరఫరా చేయబడ్డాయి ఇందువల్ల హైదరాబాదు పరిసరప్రాంతాల్లోగల 75 గ్రామాలకు అదనంగా రు 10 లక్షల ఆదాయం చేకూరింది. కొన్ని సందర్భాల్లో ఒక్కొక్క గ్రామానికివచ్చిన ధనం ఆ గ్రామంలో ఆ సంవత్సరపు భూమిశిస్తు ధనానికన్నమించింది. కొన్ని గ్రామాల్లో పరపతిసంఘాలు ఇతర బ్యాంకుసంస్థల ధనాలమొత్తానికి కొన్ని రెట్లు ఎక్కువగాకూడావచ్చింది. వచ్చే సంవత్సరాలలో ఈ మొత్తం ఇంకా పెరగవచ్చు.

పనిచేసే విధం

పశుశాఖాధికారులు నిర్ణయించిన ప్రమాణంలోవున్న పాలకు గ్రామస్థుల నుండి కొంటారు. ప్రభుత్వశకటాలలో ఈ పాలు రాజేంద్రనగర్ లోని పాల కేంద్రాలకి చేర్చబడతాయి. ప్రజలకు ఈ పాలను సరఫరాచేసేముందు రాజేంద్రనగర్ లో శాస్త్రీయపద్ధతిని పరిశుభ్రం చేయబడుతవి. పరిశుభ్రమైన పాలు అస్సి గవర్నమెంటు హాస్పటళ్లు సంక్షేమకేంద్రాలు విద్యార్థి వసతిగృహాలు మొదలైన 30 సంస్థలకు అందింపబడతాయి. ఇంక ప్రతిరోజూ 5 వేల మంది ప్రజలకు కూడా పాలు విక్రయింపబడతాయి. పాలు సేరు. 0.66 నయాపైసలదొప్పున అమ్మబడతాయి. గ్రామాలలో పాల పుత్పత్తిదారులకు వారానికొకసారి డబ్బు చెల్లింపబడుతుంది. హైదరాబాదుకు ఈ క్రింది 12 కేంద్రాలనుండి పాలు సేకరింపబడతాయి;- [1] పంజాబాదు, [2]పాల్మాకోల్ [3] షాద్ నగర్ [4] మొగల్ గిడ్డ [5] కొండుర్గు [6] పెదమంగలారం [7] మహారాజ్ పేట [8] శంకరపల్లి [9] తుక్కుగుడ [10] కొత్తూరు [11] కడ్తల్ [12] పెదఅంబర్ పేట

సంవత్సరం పైనుండి పనిచేస్తున్న ఈ కార్యక్రమంవల్ల గ్రామస్థులలో తమ ఆదాయానికి దొకమార్గమని విశ్వాసం కల్గింది. ప్రతిరైతూ తన పాలంలో కొంత భాగాన్ని పచ్చగడ్డి పెంపకానికి కేటాయిస్తున్నాడు. ఇందువల్ల పశువు

(మిగతా 8వ పేజీలో)

విసుగు

డి. రంగాచార్య

చిత్తజుడు తరుల జగముపై వసంతము గుమ్మరించ
వలపు తలపుల మంటల కోర్చి యోర్చి విసిగినాను
పడతి చూపుకు మోదుగులు కూడ అగ్గిని గుమ్మరించ
చూపుతూపు కెదద రక్తము రాల్చిరాల్చి విసిగినాను,
తమకు బరువైన విరుల తరువులు గుమ్మరించ
కుల్కుకుల్కుకు ప్రాణములు రాల్చి రాల్చి విసిగినాను
కొమ్మపై కోకిల కమ్మని పాటలు గుమ్మరించ
వలపు వడతల సంతలందు కాలికాలి విసిగినాను
పడతి పేదవికని జగమెల్ల రక్తము గుమ్మరించ
వలపు పెదవికి రక్తము త్రావిత్రావి విసిగినాను
జగము విరుల సిరికై పున మురిపెము గుమ్మరించ
విరులందించు విసము త్రావి త్రావి విసిగినాను
గుండెలను దోడి యళిజాతి మల్లెలు గుమ్మరించ
గుండెనందించి, ఇంతికి, చచ్చి చచ్చి; విసిగినాను.

కాశ్మీర దేశమున జ్ఞాపకార్థము ఏదైనా యిచ్చుకొనుట శాస్త్రార్థాల్లో కలదు. ఆ పద్ధతినే యీ కవి అనుసరించి; అస్తి చజ్ఞాతస్య విస్మరణే ప్రత్యభిజ్ఞా దర్శనం అని శాకుంతలములో చూపి" అభిజ్ఞాన శాకుంతలమని పేరిడెను. పునర్జన్మ విషయములో కవికి నమ్మిక కలదు. ఇందుమతి - అజులు - సీతారాముల ప్రేమలో దానిని సూచించెను.

8 కాళిదాస శైలి :

వైదర్భి పుశ్శయించి రచన సాగినది. సంస్కృత సాహిత్యములో మూర్ధాభిషిక్తుడైన కవియితడు. హర్షచరితములో "నిర్గతాసు న వా కస్య కాళిదాసస్య సూక్తిషు । ప్రీతిర్మధుర సాంద్రాసు మంజరీష్వివ జాయతే॥ అని బాణభట్టు చెప్పెను. ఇతని కావ్యము ధ్వని ప్రధానమైనది. స్త్రీ విషయములో ఈ కవి ॥ గృహిణీ సచివః సఖి మిథః ప్రియ శిష్యా లలితే కలావిధౌ । కరుణా విముఖేన మృత్యునాహరతా త్వం నదకం న మోహృతం ॥ అని చెప్పెను. "భార్యా మంత్రి వరః సఖా పరిజన । సైకా బహుత్వంగతా ॥ అని వల్లదేవ సుభాషితావళిలో 1353 సంఖ్యలో కాళిదాసునిదని చెప్పబడెను ఈ రెంటికి సామ్యమున్నది. భవభూతి - దండి - వామన - ఆనంద వర్ధనాచార్య మొ॥ గు వారందరు ఈ మహాకవినే అనుసరించిరి. వివిధ మనోవృత్తులను విశదీకరించుటలో కాళిదాసు అనన్యసామాన్య ప్రజ్ఞా ధురీణుడు స్వభావ - శృంగారములను పోషించుటలో సిద్ధహస్తుడు. కాళిదాసు లోకైక గురువు.

ఉగాది సందేశం:

రచన: పి. పద్మ

ఉగాది దేవికి స్వాగతమనుడీ!
ఉగాది లక్ష్మికి వందన మనుడీ!!
స్వర్థలు వీడి స్వార్థం వదిలీ
కలతలుమానీ కల్లలుమానీ
జగతిని ఎల్లరు ఒకటైనిలిచీ
సకలం సాధించగలేవండీ....

ఇతరుల దోషమ్మెంచుట మానీ
ఇతరుల లోపాలరయుటమానీ
ఇతరుల కాదర్శంగా మెలగుశె
ధ్యేయమ్మని ఎదతలచండీ....
జాతికి జీవం పెల్లుగపోసీ
జాతికి ఉన్నతిదశ సమకూర్చీ
జాతికి కీర్తిని చేకూర్చండీ
జాతికి వీరులుగా మెలగండీ....

హింసా, కౌర్యం పూర్తిగవదలీ
ఈర్ష్యాసూయలు రెంటిని విడచీ
కల్లాకపటం లెంతకుడేరక
ఇల్లూ, వాకిలిదిద్దగ లెండీ....

ఎవరికివారు జాగ్రతనెఱిగీ
ఎవరికివారు ధర్మమ్మరసీ
ఎవరికివారూ ఐక్యతగలిగీ
ఎక్కడి కక్కడ చరియించండీ....

ఉత్తరం

(5వ పేజీ తరువాయి)

మైళ్ళు మాత్రం ప్రయాణం చేయాల్సిన ఉత్తరం నాలుగు రోజులైనా తన కందలేదు. రాత్రి భోజనంచేసి కొమ్మిది గంటల రైలుకే బయల్దేరి 10గంటలకల్లా యింటికి చేరాడు మూర్తి. తాపీగా శారదకు తలదువ్వుతున్న శాంతమ్మగారు ప్రతిరోజుకన్నా ఒక గంట ముందరే కొడుకు ఈరోజు ఇంటికి వచ్చినందుకు చాలా సంతోషపడింది.

* * *

మర్నాడు ఉదయం అందరికన్నా అరగంట ముందరే గానుగ ఎద్దులా ఆఫీసు చేరుకున్నాడు మూర్తి. కొంత సేపటికి అంతా వచ్చారు. శారద వచ్చిందని అంతకుముందే తెలుసుకొన్న శేఖర్ శలవు మంజూరు కానందున రాత్రికి రాత్రే వెళ్ళి భార్యను తీసుకొచ్చుకోగలిగాడనుకొని మూర్తి ప్రతిభను ప్రశంసించాడు.

"అర్జంటు" ఫ్యాడ్ లో తన బల్ల మీద ఉన్న టపాను సర్దుకొంటున్నాడు మూర్తి అవన్నీ ఆఫీసరు క్యాంపుమండి వచ్చిన కాయితాలు మూడు రోజులు ఆఫీసుకు వచ్చినటపా అంతా ఒక గుట్ట అయిన తరువాత "అర్జంటు" వెరీఅర్జంటు ఇంపార్టెంటు "టుడే" అనే రకరకాల అలంకరణలో టేబుల్ మీద ఫైల్సన్నీ నాలుగు నిద్రలు చెసినతరువాత వాటన్నిటిని "పెద్దయ్యగారు" నిన్న క్యాంపుకు తెప్పించుకున్నారట. ఈరోజు మూర్తి టేబుల్ మీద ఉన్న కాయితాలన్నీ పెద్దయ్యగారు క్యాంపులో చూచినవే. అన్నిటిమీదా ఏమేమో వ్రాశారు. (ఎండార్సుమెంట్సు!) ఎంత శ్రమ ఇన్ని కాయితాలు చదివారు కామోలు! ఇన్ని ఎండార్సుమెంట్సు! ఇచ్చారు. ఆ వ్రాతల క్రిందనే అర్జంటున్న చోట "వెరీ" అని ఇమిడియట్ అన్నచోట "ఎటెవర్స్" అని పదోకొంత చిన్న య్యగారు కూడా పాడారు. (వ్రాశారు)

ఒక్కొక్క కాయితం వరుసగాచూచి వాటి; వాటి ప్రాముఖ్యతను బట్టి విడదీసుకొంటున్నాడు మూర్తి. ఇంతలో ఒక కాయితంమీద "మా మేనల్లుడు మూర్తికి ఆశీర్వచనాలు...." అని ప్రారంభించబడి కనపడింది. దానిమీద ఆఫీసర్ల ఎండార్సుమెంట్సుకూడాచాలా అయినవి. శ్రద్ధగా చూశాడు మూర్తి. ఉత్తరం పైభాగంలో మామగారే వ్రాశారు ఇంగ్లీషులో "అర్జంటు" అని పెద్ద అవసరుగారికి తెలుగురాదు కాబట్టి ఈ పదాన్ని చూడగానే(ఇమిడియట్ లీ లెట్ మీ నో జెస్ట్ పుటఫ్ విత్ ప్రవియస్ పేపర్స్) దీని సారాంశ మేమిటో తెలుపుతూ ఇంతకుముందు ఈ సందర్భంలో ఉన్న కాయితాలతో వెంటనే సమర్పించమని వ్రాశారు. దీనిని పూర్తిగా చదివే తీరికా, ఓపికా లేని సహాయ అధికారి తనపై అధికారి ఎండార్సుమెంటుమాత్రమే చూచి "తక్షణం జరగాలి" అని వ్రాశాడు పాపం!!

ఈ ఆఫీసులో ఎడ్మినిస్ట్రేషన్ తెలియని మేనేజర్ ప్రతి కాయితం ఓపికగా చదువుతాడు కాబోలు! ఇద్దరు ఆఫీసర్లు చదామడా వ్రాసినప్పటికీ వారికి వ్యతిరేకంగా "ఇది స్వంత ఉత్తరం" అని వ్రాశారు.

అంతకు పూర్వమే అది ఆఫీసర్ల గతులలో ఉన్న అర్జంటు చిట్టాలలో సమోదయ సెంబరు వేయబడి వచ్చినందున అచిట్టాలో తొలగింపేవరకు దానిసెవరూ ఆఫీసు కాయితాల ను